# రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

- మానవత్వానికి ప్రతీక రక్తదానం - కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని, రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని అన్నారు. సేవాదక్షతకు మారుపేరుగా, పేదల పక్షపాతిగా స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు, ఆశయాలు ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, గొప్ప మానవతా వాదిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. సమాజంలో మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని, రక్తదానం చేయడం ఒకటే మార్గమని మంత్రి సుభాష్ అన్నారు. రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని స్వచ్ఛందంగా రక్తం దానం చేయాలన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రక్తనిధి ఏర్పాటు చేస్తామన్నారు. రక్తానికి కులం, మతం, వర్గం,ప్రాంతం వంటి బేధాలు ఉండవని, కేవలం ప్రాణం కాపాడడం మాత్రమే తెలుసు అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు సిబ్బంది, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని వైద్య సేవలు అందించారు.


18వ వసంతం
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



## అవినీతి కంపులో

# శానిటరీ ఇన్స్పెక్టర్లు...





### కర్ర పెత్తనానికి మేస్త్రిలు సై! పారిశుధ్యం మాత్రం నై...నై...

- కాకినాడ నగరపాలకంలో డబ్బు యావలో శానిటరీ ఇన్స్పెక్టర్లు - మెస్త్రీలు!
- శానిటేషన్‌లో కోట్లు ఖర్చవుతున్నా... కానరాని ఫలితాలు
- డీజిల్ తాగేస్తున్న రక్త పిశాచాల వంటి వాహనాలు..!
- ఫాగింగ్ యంత్రాల ముసుగులో దోపిడీ... దోమల దాడితో రోగాల బారిన నగరవాసులు
- పనిచేసేవారు తక్కువ... జీతాలు మింగుడు ఎక్కువ
- మైక్రోలెవెల్ శానిటేషన్‌కి మంగళం...
- హెూటళ్ళలో కనిపించని పారిశుధ్యం
- ఆమ్యామ్యాలు ఫుల్
- కోట్లు ఖర్చు చేసినా ఫలితం సరిగా లేనప్పుడు వీరెందుకు?
- సూర్యనారాయణపురం పాలవర్తక యూనియన్ ట్రేడ్ లైసెన్స్ ఫీజుల అవినీతి
- ఈ పారిశుధ్య వ్యవస్థ అక్రమాలపై దృష్టి పెట్టని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఎఎస్

గంప లాభం..చిల్లు తీసిందన్న సామెత కాకినాడ నగర పాలక సంస్థకు ఖచ్చితంగా సరిపోతుంది. నగర ప్రజలు కోట్లాది రూపాయలు వివిధ రూపాల్లో నగరపాలక సంస్థకు చెల్లిస్తున్నారు. వీరికి సేవలు సక్రమంగా అందుతున్నాయా లేవా అన్న సంగతి పక్కనపెడితే...నగరపాలక సంస్థ నిధులు మాత్రం కోట్ల రూపాయల్లో ఖర్చు అయిపోతున్నాయి. మేస్త్రీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సూపర్‌వైజర్ల యేటా రూ.కోట్లకు పైగా ఖర్చు పెడుతూనే ఉంది. ఖర్చుకు తగ్గ పారిశుధ్యం స్మార్ట్ నగరంలో భూతద్దం వేసి చూసినా కనిపించదు.మస్థర్ల కార్యాలయంలో ఇన్‌ఛార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ల పాలనలో మితిమీరిన అవినీతి కంపు వెలువడుతోంది. ట్రేడ్ లైసెన్స్ ఫీజుల నిధులు జేబు సంస్థ నిధులుగా మారుతున్నాయి. డీజిల్ మాయ రూ.కోట్లలో జరిగిపోతుంది. నాణ్యమైన డీజిల్ అందక వాహనాలు పాడైపోతున్నాయి. కమిషనర్ భావన ఐఎఎస్ ఈ విషయాలను దృష్టి పెట్టిన పుణ్యాన పోరు. దీంతో ముగ్గురు మేస్త్రీలు... ఆరుగురు పర్యవేక్షకులు అన్న చందాన పనిచేసేవారు తక్కువ...కర్రపెత్తనం చేసేవారు ఎక్కవ ... రాని వారి జీతాలు మెక్కను ఇక్కడ పరిపాటిగా మారిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషనర్ భావన ఐఎఎస్ ఈ పారిశుధ్య వ్యవస్థపై సునిశిత పరిశీలన చేస్తే అటు నగర పాలక సంస్థ నిధులు దుర్వినియోగం ఆగడంతోపాటు హెల్త్ విభాగంలో అధికారి అవినీతి ఏకపక్ష వ్యవహారం వెలుగులోకి రావడంతోపాటు నగరంలో పారిశుధ్యం మెరుగయ్యే అవకాశం ఉంది. స్వచ్ఛఆంధ్రస్వచ్ఛ దివస్ సాకారం అయ్యే అవకాశం ఉంది. కెఎంసి పారిశుధ్య విభాగంలో కొందరు చీడపురుగుల అవినీతి, నిధుల దుర్వినియోగంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

సూర్య బ్యూరో ఉమ్మడి గోదావరి జిల్లాలు

- మిగతా 2 లో..

## వాలీబాల్ ఆర్చరీ క్రీడలను ప్రారంభించిన ఆయుర్వేద వైద్యులుజమాల్ ఖాన్



**చింతూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, ఆర్చరీ క్రీడలను జమాల్ ఖాన్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలని, ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ వహిస్తూ దురలవాట్లకు దుర్వ్యసనాలకు కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని, మితిమీరిన చెడు అలవాట్లు ఆరోగ్యానికి కీడు చేస్తాయని, క్రమశిక్షణతో వ్యాయామం చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని, ఆరోగ్యంతో పాటు సమాజంలో గౌరవ ప్రతిష్టలను కాపాడుకునే దిశగా యువత నడవాలన్నారు. దేశానికి వెన్నుముకగా యువత ఉండాలని, భావితరాలు నేటి యువతపైనే ఆధారపడ్డాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, షాజహాన్, విక్కీ, పి.సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనంతో పులకించిన వాడపల్లి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్త జనంతో పులకించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో కర్ణాటక, ఒడిస్సా, తమిళ నాడు, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి గోవిందా ముకుందా అంటూ స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.35 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, ఎస్ఐ ఎస్.రాము, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్రేయపురంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట రాజు ఇంటి వద్ద, వద్దిపర్రులో సర్పంచ్ జుజ్జవరపు శ్యామల హరిబాబు, అంకంపాలెంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, సర్పంచ్ ముత్తాబత్తుల రాజు, పేరవరంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు, బొబ్బర్లంకలో సర్పంచ్ నరాల శెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, రాజవరంలో జానా మంగాయమ్మ ఆంజనేయులు, మెర్లపాలెం లో సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి, తదితర గ్రామాల్లో రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మనం ఉండే పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం ఎంపీడీవో వెంకట్ రామన్ మండల ప్రత్యేక అధికారి రామారావులు అన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రజలు అందరూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువె ళ్లాలని, ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని, పరిస రాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిం చాలని, పరిశుభ్రత గురించి వేసే ముందడుగు గ్రామాలను శుభ్ర పరచడంలో దోహద పడుతుందని తెలియజేస్తూ ఈ కార్యక్రమము వల్ల ప్రజల్లో కొత్తదనంపై ఆసక్తి పెరుగుతుందని తెలియజేసారు. ఇకపై ప్రతి నెలలో మూడో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్వచ్ఛ తా కార్యాక్రమములో పాల్గొన్న ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ గడ్డం సుధా పరిపాలనాధికారి, వి.రామ స్వారూప్, ఎంఈఓలు పి.వి.ప్రసాద రావు, పచ్చా సాహెబ్, మంత్రిత్వ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు జాతి మరువలేని గొప్ప వ్యక్తి 'ఎన్టీఆర్'





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల హృదయాల్లో చిర స్థానం సంపాదించుకున్న గొప్ప ప్రజానాయకుడు నందమూరి తారక రామారావును ప్రజలు ఎన్నటికీ మరువలేరని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో నంద మూరి తారక రామారావు విగ్రహానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు కథానాయకుడిగా, రాజకీయ ప్రజా నాయకుడిగా వారు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని అన్నారు. నందమూరి తారక రామారావు పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం పథకం పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు జీడి మామిడి మొక్కలు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావు కు దక్కుతుందంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

తర్వాత స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారికి పళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి.మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి, సలాది బాపిరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు వీరబాబు, చెల్లన్న దొర, చోటు,పెద్దకాపు, సురేష్, ఎస్ రాజు, సత్యవతి, గణపతి, రాంబాబు, అబ్బులు, మీరా, పెంటమ్మ, రమణ, అప్పారావు, రవి, వీరబాబు, అన్నారావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ - టిడిపి నాయకులు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని మండల టిడిపి నాయకులు అన్నారు. యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని, ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని, నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ అందించిన ప్రజాహిత పాలన దక్షతే నేటి యువతకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నినదించి కోట్లాది ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీను, ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జిగిరి రవితేజ, మహిళా నాయకురాలు సావిత్రి, మురళి, ముప్ప రాము, పుట్టి వాసుదేవరాయులు, గార్లపాటి శ్రీనివాసరావు, గార్లపాటి రామారావు, రాయపాటి రాధ, పుట్టి శ్రీను, దుద్దుకూరి శ్రీనివాసరావు, నూతలపాటి నాగేశ్వరావు, విజ్జి గిరి దుర్గాప్రసాద్, సింగిరెడ్డి వెంకటరెడ్డి, సిలువేరు శ్రీకాంత్, పేరం రమేష్, పేరం వెంకన్న, పేరం దుర్గాప్రసాద్, నూతలపాటి అశోక్, పోతుకుంట్ల మణికంఠ, సిలివేరి భద్రయ్య, సిలివేరు రామారావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తెలుగుజాతి మరువని నాయకుడు 'ఎన్టీఆర్'

- కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే 'పిల్లి'





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుజాతి మరువని నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు అని, అలాగే తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసిన మహెూన్నత వ్యక్తి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నియోజవర్గంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. తొలుత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సర్పవరం గ్రామంలోని భవన్నారాయణ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ టిడిపి శ్రేణులతో కలసి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. తదుపరి సర్పవరం ఎన్టీఆర్ కూడలి వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎంఎల్ఏ పంతం నానాజీ, కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్య నారాయణ మూర్తి అనంతలక్ష్మి దంపతులు మాట్లాడుతూ...ఎన్టీఆర్ ఆశయ సాధనలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అనుక్షణం పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది ఎన్టీఆర్ అన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో ఈసారి చరిత్ర సృష్టించాలని, తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి ఒక రికార్డు సాధించి పెట్టాలని లక్ష్యంగా ఎంచుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్...ఎంతో ప్రణాళికాబద్ధంగా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారని, ఫలితంగా దేశ చరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటికి పైగా సభ్యత్వాలు చేపట్టి ఎన్టీఆర్ వర్ధంతి నాటికి కోటి సభ్యత్వాలను నివాళిగా అందించారన్నారు. తెదేపా కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నారా లోకేష్ కోటి మందికి ఒకేసారి బీమా పాలసీ చేపట్టారని అన్నారు. 29 ఏళ్లు గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్లఎదుట మెదులుతున్నాయని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు ఎన్టీఆర్‌ను తెలుగుజాతీ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


## వెలుగొౌట్ల కుటుంబాన్ని పరామర్శించిన వంటిపల్లి పాపారావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెలుగొౌట్ల భీమేశ్వరావు సతీమణి వెలుగొౌట్ల పద్మావతి ఇటీవల కాలం చేయడంతో కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు శనివారం నాడు కొత్తసెంటర్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మావతి చిత్రపటానికి పాపారావు నివాళులు అర్పించి ఆమె కుమారులైన వెలుగొౌట్ల సుబ్బారావు, వెలుగొౌట్ల రామకృష్ణ లను ఆయన పరామర్శించారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాఅన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధానంలో శనివారం కావడంతో ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఐ.వి. రామారావు, గణపతి, ఆలయ అర్చకులు, ఆలయ సూపర్డెంట్ మరియు దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వ్రత మాచరించారు, అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈవో వీర్ల సుబ్బారావు తగు చర్యలు తీసుకున్నారు.

# నర్సింగ్ అక్రమార్కుల్లో గుబులు !

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలల యాజమాన్యం అక్రమాలపై కొరడా ఝుళిపించేందుకు కూటమి ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలు, స్కూళ్ళ యాజమాన్యాల అక్రమాలు-నిబంధనల ఉల్లంఘనలపై వెల్లువెత్తిన ఫిర్యాదులతో రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు డి.ఎస్.వి.ఎల్.నరసింహం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీల నిర్వహణా నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మరియు కొన్ని బోగస్ కళాశాలలపై కొరడా ఝుళిపించనున్నారు. ఫిబ్రవరి 6వ తేదీన హనుమాన్‌పేట విజయవాడలో ఉన్న డిఎంఇ కార్యాలయంలో నర్సింగ్ కళాశాలల మరియు స్కూళ్ల సర్టిఫికెట్ల తనిఖీలు నిర్వహించనున్నారు. ఆ తరువాత ప్రత్యేక బృందం పర్యవేక్షణలో ఉమ్మడి గోదావరి జిల్లాలో ఉన్న కళాశాలలను తనిఖీలు చేయనున్నారు. నిజాయితీగల అధికారుల పర్యవేక్షణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలు, స్కూళ్ళలో ఈ తనిఖీలు జరుగుతాయి. నిబంధనలకు కొందరు ప్రబుద్ధులు తూట్లు పొడిచారనే ఫిర్యాదులతోనే ఈ డొంక కదిలినట్లుగా ఇప్పుడు తీవ్రంగా మారినట్లుగా తెలుస్తోంది. అనుబంధ ఆసుపత్రుల ఎంవోయూలో అక్రమాలు జరిగినట్లు ఇప్పటికే గుర్తించినట్లు చెబుతున్నారు.ఒక చిరునామాలో అనుమతులు పొంది వేరొక చిరునామాలో కళాశాలలను కొనసాగిస్తున్నవారి గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకుల పర్యవేక్షణలో ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో అక్రమాలపై కొరడా ఝుళిపించడంపై సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..




- కొరడా ఝుళిపించనున్న రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలు, స్కూళ్ళపై ఫిర్యాదులు
- ఫిబ్రవరి 6న సర్టిఫికెట్ల పరిశీలన
- క్షేత్రస్థాయి తనిఖీలకు ప్రత్యేక బృందం మూడు జిల్లాలకు రానున్నాయి
- అనుమతిలేని అవినీతి అంతస్థులో నర్సింగ్ కళాశాలలు
- అర్హత లేని అధ్యాపకులతో శిక్షణలు
- దొంగ జీవోలతో కళాశాలల నిర్వహణ నిజమేనా ?
- యాజమాన్య అనుబంధ ఎంఓయూ ఆసుపత్రుల తనిఖీలు
- ఇరుకు-ఇరుకు గదుల్లో నర్సింగ్ కాలేజీలు
- అక్రమార్కుల్లో హైరానా-గుబులు



**సూర్య బ్యూరో - ఉమ్మడి గోదావరి జిల్లాలు :**

నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు నిబంధనలకు నీళ్ళొదులుతున్నాయి. అడ్మిషన్లు మొదలుకొని విద్యార్థినిలు కళాశాల వదిలివెళ్లే వరకూ ముక్కు పిండి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నాయి. స్థానికంగా ఉన్నహాస్టళ్ళలో నీళ్ళకూరలతో విద్యార్థినులు సర్దుకుంటున్నారు. సురక్షిత తాగునీరు సైతం ఆ వసతి గృహాల్లో దొరకడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇక మూడు కళాశాలలు ఒకే కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం, బోధనా సిబ్బందిని సైతం ఒక కళాశాలకు సరిపడా మాత్రమే నియమిస్తుండటంతో విద్యాభ్యాసం ప్రశ్నార్థకంగానే మారుతుందన్న విమర్శలున్నాయి. రాష్ట్రస్థాయిలో అధికారులను మచ్చిక చేసుకొని నర్సింగ్ కళాశాలల అనుమతులు పొందుతున్నారు. ప్రభుత్వం నుంచి పెద్దమొత్తంలో స్కాలర్‌షిప్‌లు వస్తుండడంతో యాజమాన్యాలు కోట్లకు దీంతో నిర్వహణ ఇబ్బందులు లేకుండాపోయాయి. దీనికి అదనంగా విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో భారీగా వస్తుండడంతో నర్సింగ్ కళాశాలలకు డిమాండ్ ఏర్పడింది. ప్రతీ నర్సింగ్ కళాశాలకు కనీసం 13 మంది అనుభవజ్ఞుల్కెన బోధన సిబ్బంది, ల్యాబ్ సౌకర్యం, ఎంఎస్ నర్సింగ్ ఉత్తీర్ణత సాధించినవారు ప్రిన్సిపాల్‌గా ఉండాలి. అయితే ఒకే యజమాని రెండు, మూడు కళాశాలలు స్థాపించి ఇష్టారీతిన విద్యార్థులను చేర్చుకుంటున్నారు. కొంతమంది స్థానికంగా ఏర్పాటు చేసిన హాస్టళ్ళలో ఉంటూ తరగతులకు హాజరవుతుండగా, సగానికి పైగా విద్యార్థులు ఇళ్ళకే పరిమితమైనేరుగాపరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షల్లో చూచిరాతలే కావడంతో ఇబ్బడిముబ్బడిగా అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఇన్ని అక్రమాలు జరుగుతున్న నర్సింగ్ కళాశాలల్లో తనిఖీ, సర్టిఫికెట్ల పరిశీలన వెరిఫికేషన్లు, శిక్షణా ఉపాధ్యాయుల వెరిఫికేషన్, ఇతర అక్రమాల పరిశీలనకు బృందాలు రావడం కూటమి ప్రభుత్వానికినర్సింగ్ విద్యార్థినిలపై ఉన్న అభిమానంగా చెప్పవచ్చు. అక్రమాల నిగ్గుపై ఏం జరగనుందో వేచిచూద్దాం.

## ప్రజలే దేవుళ్ళు..సమాజమే దేవాలయం ఇదే మా నినాదం


**- ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అందరి అన్నగా ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛన్, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్తపుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనతో రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్ళిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక మూలాలు దెబ్బతిని నష్టపోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగిపోతున్నామన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ, రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు

**- మండల టీడీపీ నాయకులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని మండల టిడిపి నాయకులు అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో శనివారం నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు మరియు కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అని, ముఖ్యంగా పేద ప్రజల కోసం కిలో బియ్యం రెండు రూపాయలకె అందించిన ఘనత ఎన్‌టీఆర్ ది అని, ఎన్టీఆర్ అనేది పేరు కాదు అని, అదొక ప్రభంజనం అని, నటనతో కాక రాజకీయంగా కూడా ప్రజల మనసులను దోచుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్టీఆర్ సేవాసమితి సభ్యులు, నెల్లిపాక పంచాయతీ సర్పంచ్ భద్రమ్మ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకన్న, రాష్ట్ర సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత నాయకుడు నలజాల శ్రీకాంత్, విశ్వనాథం, ముత్తుకూరు శ్రీనివాస్, గాంధీ, ఇంటి శ్రీధర్, వాళ్ళ నగేష్, గుండాల నరేష్, మహేష్ మరియు గ్రామ కార్యకర్తలు, ఎటపాక మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం








**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.18.01.2025 శనివారం ఉదయం యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజనీరింగ్, సిఎస్ఈ, ఈసిఈ మరియు గ్రంధాలయ విభాగాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా యుసిఇకె ఇంజనీరింగ్ విభాగాలలో చేపట్టిన పరిశుభ్రతా కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ తొలుత చెత్తా చెదారాలను గుర్తించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీలలో పూడికతీత చేపట్టడంతో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం నాడు వివిధ విభాగాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. నెల నెలా ఒక ఇతివృత్తంతో సంవత్సరం పొడవునా 12 ఇతివృత్తాలతో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జనవరిలో నూతన సంవత్సరం, ఫిబ్రవరిలో సోర్స్-రీసోర్స్, మార్చిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిరోధం-ప్రత్యామ్నాయ సంచుల వినియోగం, ఏప్రియల్‌లో ఇన్ చెక్, మేలో నీరు-మీరు, ఇలా ప్రతీ నెలా ఒక ఇతివృత్తంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సేకరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుమారుడి మృతికి సంతాపం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కారం బాపన్న దొర కుమారుడు డాక్టర్ బాబురావు దొర అంత్యక్రియలకు ఇల్లెందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై డాక్టర్ కారం బాబురావు దొర మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటన జరగడం వారి కుటుంబానికి చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రగడ సానుభూతి తెలియజేశారు. డాక్టర్ బాబురావు దొర మరణంతో జగ్గంపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు వారి స్వగృహానికి హాజరై మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.ఎస్.పి మాడే రాములు, రంపచోడవరం టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, అసోసియేషన్ ఉమ్మడి రాష్ట్ర నాయకులు పూనం అనిల్, కిన్నెర శ్రీను, కోసం అనిల్, మల్లేశ్వరరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అవినీతి కంపులో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు...

## కర్ర పెత్తనానికి సై!.. పారిశుధ్యం మాత్రం నై...నై...

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కాకినాడ నగర కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్‌కు సంబంధించి ప్రతీ సంవత్సరం రూ.కోట్లు ఖర్చు పెడుతున్నా... అందుకు తగ్గ ప్రతిఫలాలు మాత్రం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కారణం ఈ వ్యవస్థలో అవినీతి పెరిగిపోవడం. కొందరు కోట్ల ఆస్తులకు పగడలెత్తినా ఇంకా ఆశ చావకపోవడం. ఏళ్ల తరబడిగా ఇక్కడే తిష్ట వేసి ప్రతీ పనిలోనూ అవినీతే...985 మంది వరకు పారిశుధ్య వర్కర్లు ఉన్నా.. అందులో పనిచేసేవారు తక్కువ, జీతాలు మింగుడు ఎక్కువ. ఇంత జరుగుతున్నా ఈ వ్యవస్థ అస్థవ్యస్థంపై కార్పొరేషన్ కమిషనర్ భావన ఐఎఎస్ దృష్టి పెట్టిన పాపాన పోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్లు ఖర్చు పెడుతున్నా క్షేత్రస్థాయిలో ఆ ఫలితాలు అడవి కాచిన వెన్నెలగా మారుతున్నాయి. నగరంలోని ఎలక్షన్ డివిజన్‌లలోని 101 సచివాలయాల ద్వారా పారిశుధ్య వ్యవస్థ అనునిత్యం ఉషోదయంతో నడుస్తోంది. 985 మంది ప్రయివేటు, పర్మినెంట్ కార్మికులు పారిశుధ్యంలో నిత్యం పనిచేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీరిలో కొందరు మేస్త్రీలుగా చలామణి అవుతున్నారు.

**సచివాలయ పరిధిలో కేటాయించిన కార్మికులు హాజరవుతారు...**వారితో పనులు చేయిస్తుంటారు. అయితే కార్మికులు గైర్హాజరు అవుతున్నా ఎవరికీ పట్టడం లేదు. ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేసుకొని కొందరు కార్మికులు పనిచేయకుండా ఇంటికి వెళ్ళిపోతున్నారు.. వారికి హాజరైస్తూ వారి పేరుతో జీతాలు దిగమింగుతూ అక్రమ ఆస్తులు కోట్లాదిగా సంపాదించుకుంటున్నారు.

**డమ్మీలుగా కొందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు...**కాకినాడ నగరంలో ఉన్న సర్కిళ్ళలో మూడు సర్కిళ్ళ శానిటరీ మేస్త్రీలు హీరోలుగా చలామణీ అవుతున్నారు. వీరిదే మొత్తం హవా ఇక్కడ. 7, 6, 4 సర్కిళ్ళలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు డమ్మీలుగా ఉన్నారని, ఇక్కడ మేస్త్రీలు కార్మికులను పీడిస్తూ పారిశుధ్యాన్ని అటకెక్కించారని చెబుతున్నారు. సగం మంది పనికి రాకపోవడంతో ఉన్న కార్మికులపైనే పని వత్తిడి పడుతూ వారు అనారోగ్యం బారిన పడుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు డబ్బులు దండుకోవడానికే విదులు అన్నట్లుగా మారిపోతున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం కార్మికులకు పనిని కేటాయించడం మధ్యాహ్నం ఇంకా ఏ పనులు మిగిలిపోయాయో చూసి, వాటికి గ్యాంగ్‌గా కార్మికులతో పనిచేయించడం చేయాలి. అటువంటి విధులు మచ్చుకకు కూడా సానిటరీ ఇన్స్పెక్టర్లు చేస్తున్నట్లు కనిపించడం లేదు. మధ్యాహ్నం చాలామంది కార్మికులు గైర్హాజరవుతున్నారని విశ్వసనీయ సమాచారం. కొన్ని సంవత్సరాలుగా శానిటైన్స్పెక్టర్లు ఇక్కడే పాతికపోవడం వల్ల వీళ్లు ఆడిందా ఆట పాడింది పాటగా ఉంది.దీంతో ఇలా అవినీతి రొంపులో వ్యవస్థ మగ్గిపోతోంది.

**హోటళ్ళలో కనిపించని పారిశుధ్యం..**నగరంలోని హోటళ్ళలో పారిశుధ్యం భూతద్దంలో వెతికినా కనిపించడం లేదు. ఊకపొయ్యలతో వంటకాలు చేస్తున్నారు. స్టీమ్ వాడడం లేదు. ఫ్రిజ్‌లు జంగ్ పట్టేసి అధ్వాన్నంగా ఉంటున్నాయి. మాసిన బట్టలతో స్నానాలు చేయకుండా మసిచేతులతో వంటకాలు హాయ్ హోటల్లలో ఎలుకలు, బొద్దింకలు వీరవిహారం చేస్తున్నాయి. జగన్ ప్రభుత్వం నుంచి కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెల్త్ ఆఫీసర్ హోటళ్ళలో తనిఖీలు చేసిన పాపాన పోలేదు. అపరిశుభ్ర వాతావరణంలో హోటళ్ళ వలన నగర ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.

**పాల యూనియన్ ట్రైడ్ లైసెన్స్ డబ్బులు ఎక్కడ..?**

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని సూర్యనారాయణపురంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పాల యూనియన్ కార్యాలయం ఉంది. దీనిలోని సభ్యులు సుమారు 300 మంది వరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకినాడకు మోటార్ సైకిల్ లపై వచ్చి పాల వ్యాపారం చేస్తూ ఉన్నారు. వీరికి ట్రేడ్ లైసెన్స్ కట్టించేలా ఆయా ప్రాంతీయ ఇన్స్పెక్టర్లు కృషి చేయాలి. సుమారు సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు ఈ యూనియన్ ద్వారా చెల్లిస్తూ ఉంటారు. అయితే ఈ ట్రైన్ లైసెన్స్ లో అవినీతి కంపు చెలరేగినట్లు విశ్వసినియ సమాచారం. దీనిలో ఓ కీలక శానిటరీ ఇన్స్పెక్టర్ హస్తము ఉన్నట్లుగా సమాచారం.

**ఫాగింగ్ యంత్రాల ముసుగులో డీజిల్ తాగుడు...!**

దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఫాగింగ్ మిషన్లు 21, వాహనాల్లో తిప్పే పెద్ద ఫాగింగ్ యంత్రాలు 4 ఉన్నాయి. వీటికి నెలకి లక్షల్లో డీజిల్ వాడుతున్నట్లు చూపిస్తున్నారు.

ఇందులో అవినీతి అంత ఇంత కాదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఓ మేస్త్రీ మొత్తం చక్రం తిప్పడం ఇక్కడే చెల్లిందట. ఇప్పటికైనా కమిషనర్ భావన ఐఎఎస్ సునిశితంగా పరిశీలన చేసి నగరంలో పారిశుధ్య సమస్యలు తీర్చడంతోపాటు, అవినీతిని వదిలించాలని ప్రజలు కోరుతున్నారు.

# మరపురాని మహామనిషి ఎన్టీఆర్

**- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** అందరూ సామాన్యులుగానే పుడ తారు. కానీ అసామాన్యులుగా ఎదిగేవారు కొందరే. డబ్బు సంపాదించడమో, తాము పని చేసే రంగంలో ఉన్నత స్థానానికి వెళితేనో అసామాన్యులుగా మారరు. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన వారే అలా గుర్తింపు తెచ్చుకుంటారు. అలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. ఎన్టీఆర్ అలాంటి కోవలోకి వస్తారని రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకులరామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గోపాలపురం తన స్వగ్రామం లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భముగా అయన విగ్రహానికి గ్రామ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ సినిమాల్లో అయినా, రాజకీయరంగంలో అయినా తనదైన ముద్ర వేశారు. అది ఆయన ఎదగడంలో కాదు, తెలుగు ప్రజల్ని ఎదిగేలా చేయడంలో కృషి చేసారని కొనియాడారు. తెలుగు ప్రజలకు ఈరోజు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందంటే దానికి ఎన్టీఆర్ వేసిన పునాదులే అని అన్నారు. పేద పిల్లలు పాలపిండితో, పేదలు జొన్న అన్నం తినాల్సిన రోజుల్లో అందరికీ బియ్యం అందించిన సంక్షేమం ఆయనది. తెలుగుకు ఉన్న సంస్కృతిక వైభవం ఇప్పటికీ భావితరాలకు అందుతోందంటే దానికి కారణం ఎన్టీఆర్ అని చెప్పడానికి సందేహించాల్సిన పని లేదు.ఆయన ఘనమైన వారసత్వం కొనసాగిస్తే తెలుగు ప్రజల గుర్తింపు అలాగే కొనసాగుతోందని అన్నారు. అలాగే మండల కేంద్రంలో తెలుగు యువత అధ్యక్షులు సతీష్ రాజు తదితరులతో కలిసి నివాళులు అర్పించారు. పొడగట్లపల్లి సకినాల గణపతి, గోపిశెట్టి సత్తిపండు, బండారు శ్రీనివాస్, ఈతకోటలో గ్రామ సర్పంచ్ సుబ్బలక్ష్మి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ మాసబత్తుల ఆనందరావు, గంధ్రోతు సత్తిబాబు, లక్ష్మి, పోలవరం, రావులపాడు, వెదిరేశ్వరం గ్రామాల్లోని నాయకులు అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## వాహనదారులు ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించండి

**- ఎస్సై హరీష్ కుమార్**



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అల్లవరం ఎస్ఐ హరీష్ కుమార్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 17 నుండి 23వరకు జరుగు రోడ్డు భద్రతా వార్షికోత్సవంలో భాగంగా అల్లవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద వాహనలను తనిఖీ చేసి,హెల్మెట్ ధరించనీ వారికి హెచ్చరికలు జారీ చేశారు.హెల్మెట్ ధరించకపోతే భారీ ఫైన్ వేయబడుతుందని ప్రయాణం చేసినప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. వాహనదారులు అతివేగంతో వాహనాలను నడపరాదని, సేఫ్టీ కోసం అనేక ప్రచారాలు చేస్తున్నా వాహనదారుల తీరు మారటం లేదని, హెల్మెట్ ధరించనివారికి అవగాహన కల్పించారు. మీ క్షేమం కోసం చెప్తున్న ప్రతిఒక్కరు వాహనం నడిపేటప్పుడు బండి రికార్డు, హెల్మెట్ తప్పనిసరిగా వుండాలన్నారు. హెల్మెట్ లేని వాహనదారులకు ఫైన్ వేశారు. ఈసేవ ఆన్లైన్ ద్వారా ఫైన్ చెల్లించాలని సూచించారు.

## మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సత్యానందరావు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, చిన్న కె.వి., మైగపుల గురవయ్య, పడాల కొండారెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెరవలిలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు



పెరవలి,మేజర్ న్యూస్ :తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల ప్రజా పరిషత్ లో జనవరి 18 వ తే దీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కార్చెర్ల సీతారాం ప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ రమణ, ఇంచార్జ్ డిఇ హౌసింగ్ విక్టర్ బాబు, ఐసిడిఎస్ సిబ్బంది,ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు. అదేవిధంగా పాత పోలీస్ స్టేషన్ సెంటర్లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆ ంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసె ఫ్, ఎంపీటీసీ రాపాక ప్రమీల రాణి, పంచాయతీ కార్యదర్శి ఆకుల లక్ష్మీనారాయణ పంచాయతీ సిబ్బందితోపాటు తెదేపా జనసేన బిజెపి నాయకులు సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, షేక్ మేరావలి, బట్నం రవిబాబు, ననుబోలు రాధాకృష్ణ, పంపన మావుళ్ళు, మాణిక్ రెడ్డి మురళీకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానూరు పిహెచ్‌సిలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జనవరి 18వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యఅధికారులు మరియు వైద్య సిబ్బంది ఆస్పత్రి ఆవరణలో శ్రమదానం చేశారు.డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ హేమరాజుల ఆధ్వర్యంలో ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను సిబ్బందితో కలిసి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జయమణి, ఎస్టిఎస్ ఆశాజ్యోతి,ఎంపి హెచ్ఈఓ, సత్యేంద్ర, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు ఆశ వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ‘స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్’లో భాగస్వాములు కావాలి

**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి కోరారు. రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండే విధంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్–స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత ఉండే విధంగా 12 నెలలు 12 రకాలుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధి చెందేవిధంగా ప్రత్యేక దృష్టిపెట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. మన గ్రామం, మన మండలం, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి చెందాలంటే అందరూ ఆరోగ్యంగా ఉండి ఎక్కడికక్కడ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదేవిదంగా అందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. మీ మీ గ్రామాలలో సిసి రోడ్డులు మంజూరు అయి రోడ్డులు వేసినప్పుడు డ్రైనేజీ కి స్థలం వదిలి రోడ్డు లు వేయాలని అమె అన్నారు.ప్రతి రోజు అందరు వేడినీరు త్రాగాలని అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం 12 నెలలపాటు 12 రకాలుగా నెలకొక కార్యక్రమం చొప్పున ప్రతి నెల మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత





కార్యక్రమం డిసెంబర్ 25వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధికి అనూకులంగా ఉందని అదేవిధంగా టూరిజం అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టి టూరిజం ప్రాంతంలో ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీల ద్వారా తగు చర్యలు చేపట్టి మహిళలకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొన్ని టూరిజం ప్రాంతాలలో కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా నిర్మూలించాలని మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ వేయకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలో ప్రతి గ్రామంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో అందరం కలిసికట్టుగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రతి వ్యక్తి ముందుకు రావాలని ఆయన తెలిపారు.

ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చెత్తకుండీలలోనే చెత్త వేసిన ఎడల సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా ఒకచోట చెత్తను డంపు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతం ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే ముఖ్యంగా మన గృహాల చుట్టూ అదేవిధంగా పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రతగా ప్రభుత్వంతోపాటు ప్రజలందరూ కలిసికట్టుగా ప్రజలందరూ ముందుకు రావాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుండి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, మహిళా సంఘాలతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై శాసన సభ్యురాలు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అదేవిధంగా ప్రజా ప్రతినిధులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.బాలకృష్ణ, ఎంపీటీసీలు కె.వంశీ, ఉలవల లక్ష్మి, గెద్దాడ సర్పంచ్ వి.ప్రసాద్ ,మండల ప్రత్యేక అధికారి షరీఫ్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వర రావు, డిఎల్పిఓ.పి. నర్సింగరావు, ఎంపీడీవో సుండం. శ్రీనివాసరావు దొర, తాసిల్దార్ పి.రామకృష్ణ, మండల వ్యవసాయశాఖ అధికారి కె.లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ, అడబాల బాపిరాజు, యం.వీరబాబు, అప్పారావు మహిళా సంఘాలు, వివిధ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ -చినరాజప్ప



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్థంతి వేడుకలను సామర్ల కోట మఠం సెంటర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అడబాలకుమారస్వామి, బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ పేద ప్రజల కోసం పనిచేయా లని ఉద్దేశంతో పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా అద్భుతమైన పరిపాలన సాగించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ అనుభవం లేకపోయినా అనేక నిర్ణయాలు తీసుకుని మున్సిబు,కర్ణాల వ్యవస్థ రద్దు, రెండు రూపాయలకే బియ్యం, మాండలిక వ్యవస్థ వంటి చట్టాలను అమలుపరిచారని,గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు సౌకర్యం,వైద్య సౌకర్యాలను కల్పించడం జరిగిందని, అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఎన్నికల్లో చంద్రబాబు ఏదైతే హామీలు ఇచ్చాడో ఆహామీలన్నీ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, అలాగే పెద్దాపురం నియోజకవర్గంలో ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చినరాజప్ప అన్నారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ నాయక ులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కౌన్సిలర్లు బలుసు వాసు,పిల్లాడి సత్యవతి,కంటే జగదీష్ మోహన్, అందుగుల జార్జి చక్రవర్తి, గొల్తి సత్యనారాయణ, తాతపూడి కృష్ణబాబు, కాళ్ళ రవీంద్ర, నూతలపాటి అప్పారావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం తదితర లక్ష్యాలతో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో మఠం సెంటర్ వద్ద మున్సిపల్ కమిషనర్ ఎ. శ్రీవిద్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలు బాగుపడాలి, శుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తమ ఇంటి పరిసరాల్లో చెత్తను పడివేయడం వలన అనేక రకముల అనారోగ్య సమస్యలు తలెత్తడం,డెంగ్యూ వంటి రోగాలు వ్యాపించడం జరుగుతుందని అన్నారు. చెత్తను డ్రైన్ లలోనూ,రోడ్డు మీద పడకుండా తడిచెత్త,పొడిచెత్త ను వేరుచేసి శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు.సామర్లకోట పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం డ్రైన్లలో పూడికను తొలగించారని,తిరిగి మళ్ళీ కూటమి ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో పట్టణంలో డ్రైన్ లను బాగు చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని,అలాగే పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

**– ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఖ్యాతిని, ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా నియోజకవర్గంలో అనేకచోట్ల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్థంతిని పురస్కరించుకుని స్థానిక గవర్నమెంట్ హాస్పటల్లో రోగులకు రొట్టు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా, రాజకీయరంగంలో కూడా తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల కోసం, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అధికారం చేపట్టి బడుగు బలహీనవర్గాలకు, మహిళలకు అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తాలూకా నుండి మండలాల విభజన చేసి పరిపాలన ప్రజల వద్దకే అందించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలుగు ప్రజలందరూ కోరుకుంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఆ విషయంపై దృష్టి పెట్టి ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ అందులోనూ ముఖ్యముగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ వెంకటలక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిసిన రీసర్వే డిటి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీని శనివారం రీ సర్వే డిటిగా నూతనంగా విధులలో చేరిన కె.వి.వి.దుర్గాభవాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలుపుతూ ప్రస్తుతం మండలంలో రీసర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, కావున రైతులకు అందుబాటులో ఉంటూ రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సామోరు, తదితరులు ఉన్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శనివారం ఉదయం కాకినాడ పిడిఎం కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డా.ఇ.లీలాశ్యామ సుందరి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ పర్యవేక్షణలో వేదపండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆసాదులు, సిబ్బంది ఎస్.వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్ రోల్ మెడల్‌గా ఉంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– మువ్వా శ్రీనివాస్**



ఎటపాక, మేజర్ న్యూస్ : పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్‌గా ఉండడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అరకు పార్లమెంట్ అధికారి ప్రతినిధి ముమ్వా శ్రీనివాస్ అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పరిశుభ్రతమైన రాష్ట్రలలో నెంబర్ వన్‌గా నిలవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులోనే భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ముమ్వా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముమ్వా శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్‌ను విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛతా హీ సేవపై ర్యాలీ నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా శుభ్రం చేయాలన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుబ్బారావు, ఎంపిడిఓ, మాజీ జెడ్పిటిసి రవి కుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మురళి, రాంబాబు, విఆర్వో రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ ఆప్టిమైజింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్ పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**– యుసిఇకె ఆధ్వర్యంలో 20వ తేదీ నుండి 25వ తేదీ వరకూ నిర్వహణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ ట్రైనింగ్ & లెర్నింగ్ (అటల్) అకాడమీ సహకారంతో ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆరు రోజుల పాటు “ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ ఆప్టిమైజింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్ విత్ స్మార్ట్ మెటీరియల్స్ అండ్ స్టోరేజ్ సొల్యూషన్స్” అను అంశంపై జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) నిర్వహించనున్నట్లు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ & ఎఫ్‌డిపి కో–ఆర్డినేటర్ ప్రొ. వి.వి.సుబ్బారావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ & కో–కోఆర్డినేటర్ డా.కె.దిలీప్‌కుమార్‌లు తెలిపారు.ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు, సబ్జెక్ట్ నిపుణులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన సాంకేతికతలకు సంబంధించిన అధునాతన సాంకేతిక అంశాల పట్ల అవగాహన కలుగుతుందని వారు తెలిపారు. సమృద్ధిగా లభించే సౌరశక్తి, విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడానికి ఫోటోవోల్టాయిక్ సూత్రాన్ని ఉపయోగించి వినియోగించబడుతుందని, అత్యాధునిక సాంకేతికతలు, స్మార్ట్ మెటీరియల్స్‌పై దృష్టి సారించడంతో పాటు సైద్ధాంతిక భావనలు మరియు ప్రాక్టికల్ ఇంప్లిమెంటేషన్, గరిష్ట సామర్థ్యం, స్థిరత్వం కోసం పునరుత్పాదక ఇంధన వ్యవస్థలను ఆప్టిమైజ్ చేసేందుకు ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుందన్నారు. అలాగే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో పురోగతి, స్మార్ట్ మెటీరియల్స్ ఏకీకరణ, వినూత్న నిల్వ పద్ధతులు మరియు ఆప్టిమైజేషన్ వ్యూహాలతో సహా కీలకమైన అంశాల పట్ల ఎఫ్‌డిపిలో అవగాహన కల్పిస్తామన్నారు. ఐఓటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ప్రభావాన్ని కూడా అన్వేషిస్తుందన్నారు. ఎఫ్‌డిపిలో భాగంగా ఇంటరాక్టివ్ లెక్చర్‌లు, ప్రాక్టికల్ సెషన్‌లు మరియు కేస్ స్టడీస్‌ల ద్వారా పునరుత్పాదక ఇంధన సాంకేతికతలలో తాజా పరిణామాల పట్ల అవగాహన పెంపొందుతుందని ఎఫ్‌డిపి కో–ఆర్డినేటర్ ప్రొ.వి.వి.సుబ్బారావు, కో–కోఆర్డినేటర్ డా.కె.దిలీప్‌కుమార్‌లు వివరించారు.

# జెఎన్టీయుకెలో ‘జంగిల్ బుక్’ ఓపెన్ స్కూల్



కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) ఎదురుగా నవీకరించిన (రెనోవేషన్) ‘జంగిల్ బుక్’ ఓపెన్ స్కూల్‌ను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి.మురళీకృష్ణ ప్రారంభించారు. యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరుకాగా అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్‌లు విచ్చేశారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ నవీకరించిన ఓపెన్ స్కూల్‌లో విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ప్రతీ ఒక్కరు ఇష్టపడతారన్నారు. అధ్యాపకులు ఏడాదిలో నాలుగైదు తరగతులు తీసుకుంటే బోధనలో ఉన్న సంతృప్తి వర్ణించలేనిదన్నారు. ఈ ఓపెన్ స్కూల్‌లో విద్యార్థులు కూడా పాఠ్యాంశాలపై స్వేచ్ఛగా చర్చలు జరుపుకోవచ్చునన్నారు. శాంతినికేతన్ మాదిరిగానే ఇక్కడ కూడా విద్యార్థులు సరదాగా తరగతులకు హాజరుకావచ్చునన్నారు. విభాగాల వారీ సమావేశాలను కూడా ఇక్కడ నిర్వహించుకోవచ్చునని, తద్వారా విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించినట్లు అవుతుందన్నారు. అప్రజ్ఞాయత్ మైత్రి వినశ్యతి...తరచూ కలవకపోతే స్నేహం క్షీణిస్తుందని, తరచుగా కలుస్తూ ఉంటేనే మైత్రీ భావంతో మానవ సంబంధాలలో మాధుర్యం ఉంటుందని, మానసిక ఉల్లాసం, ప్రశాంతత ఏర్పడతాయన్నారు. ఓపెన్ స్కూల్ నవీకరణకు కృషి చేసిన చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, డిఇఇ సన్నీ ఫ్రాన్సిస్, ఏఇఇ బి.నవీన్ మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆయన అభినందించారు.

రెక్టార్ ప్రొ.కెవి.రమణమాట్లాడుతూ నవీకరించిన ఓపెన్ స్కూల్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఓపెన్ స్కూల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కాలుష్యరహితమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు తరగతులకు హాజరయ్యేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ కాన్సెప్ట్ చాలా బాగుందని, ప్రకృతితో మమేకం కావడం ద్వారా మనస్సు కూడా చాలా ప్రశాంతంగా ఉండడంతో పాటు మనం చక్కగా పనిచేస్తారన్నారు. తరగతి గదులలో నేర్చుకునే కన్నా ప్రకృతికి దగ్గరగా ఉన్న ఇటువంటి ఓపెన్ స్కూల్స్‌లో పాఠ్యాంశాలను సులభరీతిలో నేర్చుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.జి.ఏసురత్నం, ప్రొ.ఏఎం.ప్రసాద్, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ప్రొ.ఏఎస్ఎన్.చక్రవర్తి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.స్వరూపారాణి, ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, మాజీ ఉపకులపతులు ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, ప్రొ.కె.పద్మరాజు, విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యం

**– పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలోనూ పరిసరాల పరిశుభ్రత ద్వారానే ప్రజల ఆరోగ్యాన్ని రక్షించగలుగుతావని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప అన్నారు శనివారం సామర్లకోట మండల ఎంపీడీవో కే హిమ మహేశ్వరి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్–స్వచ్ఛ దివాస్ కార్యక్రమము పి.వేమవరం గ్రామమునందు జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు నిమ్మకాయల రాజప్ప ప్రారంభం చేయగా ప్రతి గ్రామాలను సంపూర్ణ పారిశుధ్యం పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యంగా ఉంటారని తద్వారా గ్రామాల అభివృద్ధిని అన్నారు అటువంటి ఉద్దేశంతోటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు కార్యక్రమమునకు ట్రైనీ కలెక్టర్ భావన , జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ , మండల పరిషత్ అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు , తాసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ నూక రత్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.హిమా మహేశ్వరి పిఓపిఆర్డి బైరవ మూర్తి,పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ మరియు వివిధ శాఖ అధికారులందరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చదరంగం పోటీలను పరిశీలించిన ఆర్బిటల్ కమిషనర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఐదు రోజులపాటు జరుగుతున్న 13వ జాతీయస్థాయి పాఠశాలల చదరంగ పోటీలు రెండవ రోజు శనివారం హెూరాహెూరీగా జరిగాయి.ఈ పోటీలను ఆలిండియా ఫెడరేషన్ ఆర్బిటర్స్ కమిషన్ చైర్మన్ అయిన ఆర్ రాజేష్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన 8 హాల్స్‌లో జరుగుతున్న చదరంగ పోటీలను తిలకించి ఆర్బిటర్స్ కి ప్రత్యేక సూచనలు తెలియజేశారు. తదనం తరం పోటీలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే చదరంగం ఆటకు సంబంధించిన మెలకువలను తెలియజేసే విధంగా ఒక ఆట ఆడి చూపించారు. కార్యక్రమం లో ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ కెవివి శర్మ, అధ్యక్షులు ఎసిఎ అడుసుమిల్లి, ప్రథమ ఎ -గ్రేడ్ ఇంటర్నేషనల్ చెస్ ఆర్బిటర్ ఆఫ్ ఇండియా అయిన రతినం అనంతరామ్, చెస్ నిర్వాహకులు అయిన శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ ప్రకాష్ పర్యవేక్షించారు.

## గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యాక్రమం



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్: పెద్దాపురం మండలంలో జె.తిమ్మాపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆదేశాల మేరకు స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పంచాయతీ సిబ్బంది ఎం.డి.సుభాని ఆధ్వర్యంలో శనివారం ఉదయం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ గుమస్తా దొరబాబు, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా ప్రతిజ్ఞ చేశారు. దీనిలో భాగంగా మండలంలోని గుడివాడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రటరీ జి.శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించి, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రజలకు అవగాహన కల్పించారు. దీనికి ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒక మండలం ఒక గ్రామం రీ సర్వే పనులు ప్రారంభం

**- క్షేత్ర స్థాయిలో గ్రామ సభల నిర్వహణా**
**- జిల్లా వ్యాప్తంగా 16 గ్రామాల్లో 130 బృందాల అధ్వర్యంలో 35,026 ఎకరాల్లో రీ సర్వే**
**- కలెక్టర్ ప్రశాంతి**

**నిడదవోలు, మేజర్ న్యూస్ :** గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు గ్రామ కంఠం, రైతు, భూ యజమాని వారీగా ప్రవేటు భూముల గుర్తింపు, మ్యాపింగ్ విధానం పారదర్శకత తో రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం సాయంత్రం నిడదవోలు మండలం లో తాడిమళ్ళ గ్రామంలో రీ సర్వే పనులు, ఉనకర మిల్లి గ్రామంలో పల్లె పండుగ పనులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే పనులకు చెందిన రీ సర్వే గ్రామాల్లో గ్రామ సభలు, బహిరంగ సభలు నిర్వహించి ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా భూముల రికార్డులు రూపొందించాల్సి ఉందన్నారు.. ఇందుకు 120 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు ఎస్‌వోపి రూపొంది ంచడం జరిగిందన్నారు. ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా రికార్డులను సరిచేయాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుంచి ఒక గ్రామం చొప్పున 16 గ్రామాల్లో రీ సర్వే పనులు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. అన్ని రకాల భూసమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించాలన్నారు.



రీసర్వేతో నష్టపోయినట్లు రైతులెవరైనా ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వేలో జరిగిన పొరపాట్లను గ్రామసభల ద్వారా సరి చేయాలన్నారు. గ్రామసభ నిర్వహణపై ముందుగా గ్రామంలో ప్రచారం చేసి, తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామస్థాయి సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 గ్రామాల్లో 130 బృందాల అధ్వర్యంలో 35,026 ఎకరాల్లో రీ సర్వే పనులు చేపట్టడం జరిగిందన్నారు. తొలుత గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు జనవరి 20 వరకూ చేపట్టాల్సి ఉందన్నారు. తదుపరి ప్రవేటు వ్యక్తుల భూములు గ్రౌండ్ ట్రూథింగ్, విస్తీర్ణం, రైతు వివరాలు , ప్రస్థుత భూ యజమాని, సర్వే, సెటిల్మెంట్ టైటిల్ డీడ్ వంటివి నిర్ధారణ చేయాలన్నారు. ఎక్సటెంట్ సరి చూసుకోవాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణ జరగకుండా చూడాలని, చెరువులు, తదితర భూములను గుర్తించాలన్నారు. ఆర్ ఎస్ ఆర్, వన్ బి, రీ సర్వే రికార్డులు ఒకేలా ఉండాలనీ, ఈ విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడరాదని స్పష్టం చేశారు.

నిడదవోలు మండలంలో పల్లె పండుగ కింద రూ.409.93 కోట్లతో చేపట్టిన 83 పనులను పంచాయతీ రోడ్ల పనులను పరిశీలించిన ఉనకర మిల్లి గ్రామంలో పనులని ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గ్రామాల్లో రహదారుల అభివృద్ధి సాధ్యం అవుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డ్వామా పిడి ఏ నాగమహేశ్వరరావు, సర్వే & ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు బి. లక్ష్మి నారాయణ, ఇన్స్పెక్ట ర్ ఆఫ్ సర్వేయర్ టి. వెంకటే శ్వరరావు, ఈ. ఈ, పంచాయ తీరాజ్ పి. రామ కృష్ణారెడ్డి, ఎంపిడిఓ డి లక్ష్మీనారాయణ, డిఈ పంచాయతీరాజ్ కే రామ మోహన్ రావు, ఏఈలు కే భగవాన్ నారాయణ, ఎన్. ఏడుకొండలు, మండల సర్వే యర్, వి. నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యం - ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ద్వారానే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతీ నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె.శ్రీరమణి పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిటిలు భానుకుమార్, దయానందరాజు, డివైఎస్ఓ ప్రసాద్, విజయ కుమారి, నారాయణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కార్యాలయ పరిసరాలను సిబ్బంది పరిశుభ్రం చేయడం జరిగింది. దీనికి ముందుగా ప్రతిజ్ఞ చేశారు. పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.వెం కటలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛదివాస్ కార్యక్రమం ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. కార్యాలయంలో పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిటి లక్ష్మీకుమారి, ఆర్ఐ వెంకటరమణ, సర్వేయర్ సామెూరు, రీ సర్వే డిటి కె.వి.వి.దుర్గా భవాని, వీఆర్వోలు కిరణ్, వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్య నిర్వాహణా ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,00,920/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.87,090/-లు, కేశఖండన ద్వారా రూ.5,800/-, తులాభారం ద్వారా రూ.950/-, మొత్తం రూ.2,94,760/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేదపండితులు స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిం చడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహొర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న డిఎల్‌పిఓ



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రత ద్వారానే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, డిఎల్‌పిఓ ఎం.బాలా మణి తెలిపారు. శని వారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా ప్రతీ నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం డిఎల్‌పిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ ఎం.బాలామణి మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ జరుగుతుందని డిఎల్‌పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ మైథిలి, కార్యాలయ సిబ్బంది వెం కట్, రెడ్డి, సత్యనారాయణమ్మ, పంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కార్యాలయ పరిసరాలను సిబ్బంది పరిశుభ్రం చేయడం జరిగింది.

దీనికి ముందుగా ప్రతిజ్ఞ చేశారు. పెద్దాపురం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛదివాస్ కార్యక్రమం ప్రతిజ్ఞ చేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఈరంకి ప్రభాకర శర్మ, ఎపిఓ సుధీర్, కార్యాలయ సిబ్బంది మహేష్, సుధాకర్, రాజు, ఎంజి ఎన్‌ఆర్ఇజిఎస్ సిబ్బంది, ఎంఇఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ పెద్దాపురం ఆధ్వర్యంలో శనివారం కాకినాడ, రాజమండ్రి, కోనసీమ జిల్లాల్లో మొత్తం 37 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షలో 8971 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 6499 (72.44శాతం) మంది హాజరయినట్లు నవోదయ విద్యాలయం ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కాటా రామకృష్ణయ్య తెలిపారు. ఈ పరీక్ష వ్రాసిన వారిలో 80 మందిని నవోదయ విద్యాలయ సమితి సిబిఎస్ఇ యొక్క సహాయంతో ఎంపిక చేస్తుందని, ఎంపికైన విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో జాయిన్ అవుతారని, ఈ విధంగా జాయిన్ అయిన విద్యార్థులు 12వ తరగతి వరకు చదువుకోవచ్చునని, విద్యార్థులకు అన్ని వసతులు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతాయని, నవోదయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కాటా రామకృష్ణయ్య తెలిపారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్

**- సీహెచ్. లావణ్య**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను అనుసరించి ఎక్సైజ్ కార్యాలయం (నార్త్) ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి శీహెచ్ లావణ్య తెలియ చేశారు. మనం నివసించే ప్రాంతాలు, కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. అదే స్ఫూర్తితో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషను హౌస్ అధికారి ఆర్.త్రినాథ్, సబ్ ఇన్స్పెక్టర్ సి.రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్





**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరులో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛా దివాస్‌కు శనివారం అనూహ్య స్పందన లభించింది. చింతూరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతూరు ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో పేరుకొనిపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, గడ్డి, పిచ్చి మొక్కలు, శుభ్రపరిచారు. బస్టాండ్ పరిసరాలు అధ్వాన్నంగా ఉండటంతో ఐటీడిఏ పిఓ అపూర్వ భరత్ తో పాటు, యంపిడిఓ చైతన్య, ఉప వైద్యధికారి డా. పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి సిబ్బంది, ఇఓఆర్‌డి మెూహన్, స్థానికులు పాల్గొని చెత్తను తొలగించారు. ఉత్తమ సేవలు కనబర్చినవారికి పిఓ బహుమతులు ప్రకటించారు. బస్టాండ్ పరిసరాల్లో మద్యం త్రాగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంపిడిఓ ను పిఓ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివాస్ పాటించాలని పిఓ అందరికి సూచించారు.

## పోరాట యోధులు కామ్రేడ్ పిళ్లే, రామనాథం స్ఫూర్తితో బలమైన కార్మికోద్యమం నిర్మించాలి



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : ఇరిగేషన్ కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ పి.మనోహర్ పిళ్లే ,ప్రజా దర్శకుడు టి.జె.రామనాథం ల స్ఫూర్తితో బలమైన కార్మికోద్యమం నిర్మించాలని సిఐటియు సీనియర్ నాయకులు టి.ఎస్ ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ధవళేశ్వరం సిఐటియు కార్యాలయంలో పిళ్లే,రామనాథం ల వర్ధంతి సభ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ మూర్తి అధ్యక్షత వహించారు.తొలుత పిళ్ళే, రామనాథం చిత్ర పటాలకు సిఐటియు సీనియర్ నాయకులు టి.ఎస్ ప్రకాష్,గురవారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు సీనియర్ నాయకులు టి.ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ వారిద్దరితో ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లా డుతూ ప్రైవేటీకరణ విధానాలతో అన్ని ప్రజా వ్యవస్థలను కార్పోరేట్ లకు ప్రభుత్వాలు ధార పోస్తున్నాయని ఇలాంటి అంశాలను 1990 దశకంలొనే తమ కళారూపాలు, ఉపన్యాసాలు ద్వారా పిళ్లే,రామనాథంలు ప్రజలకు వివరించారని అరుణ్ తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం, స్మార్ట్ మీటర్ల భారానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కర్రి రామకృష్ణ, ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి, ఇరిగేషన్ యూనియన్ నాయకులు పేరయ్య లింగం,సిఐటియు నాయకులు ఎస్ ఆర్ మెూహన్,పడాల రామకృష్ణ, గురవారెడ్డి,కె.రంగారావు,దడాల శేషారావు, శ్రీ రాములు, రామకృష్ణ,డి.శ్రీను, సాయి ప్రసాద్,పిళ్లే కుటుంబ సభ్యులు శాంత,లక్ష్మీ,డి వై ఎఫ్ ఐ నాయకులు ప్రణయ్,శ్రీనివాస్, సురేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 20వ తేదీ " రాజానగరం మండల పిజిఆర్‌ఎస్"కు హజరు కానున్న కలెక్టరు ప్రశాంతి

**- యధాతథంగా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులు హజరు కావాలి కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో భాగంగా రాజానగరం మండలం ఎమ్‌పిడివో కార్యాలయం నుంచి హజరు కానున్నట్లు , అదే సమయంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ సోమవారం యధావిధిగా కలక్టరేట్ నుంచే హజరు కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలన్నారు. డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వ్యయ ప్రయాసలకోర్చి ప్రజలు మండల కేంద్రంలో పరిష్కారం అయ్యే వాటి పరిష్కారం కోసం జిల్లా కలక్టరేట్ కు రావడం జరుగుతోందని, అదే సమయంలో మండల కేంద్రంలో తక్కువ అర్జీలను స్వీకరించడం గమనించడం జరిగిందన్నారు. ఈక్రమంలో తొలిసారిగా నల్లజర్ల మండలం పిజిఆర్‌ఎస్ కార్యక్రమం లో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. ఇకపై ప్రజలు వారి సమస్యలను స్థానికంగా ఉండే అధికారుల సమక్షంలో పరిష్కారం కోసం సంప్రదించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర కారాగారంను పరిశీలించిన జిల్లా గౌరవ ప్రధాన జిల్లా జడ్జి గంధం సునీత



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శనివారం సుప్రీం కోర్ట్ వారి ఆదేశాల మేరకు మోడల్ ప్రిజన్స్ మాన్యువల్, 2016లోని 29వ అధ్యాయం ప్రకారం జైలు అధికారులకు జారీ చేసిన అన్ని నియమాలు, నిబంధనలు మరియు ఆదేశాలు ప్రకారం కుల, మత మరియు లింగ వివక్షత లేకుండా ఖైదీల ను చూడాటం మరియు వాటి అమలుకు సంబంధించిన పరిశీలన కోసం తూర్పు గోదావరి జిల్లా గౌరవ ప్రధాన జిల్లా జడ్జి గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు గామరియు బోర్డు ఒఫ్ విజిటర్స్ తో కలిసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంను సందర్శించారు. కారాగారంలోని ఖైదీల ను కుల, మత మరియు లింగ వివక్షత లేకుండా చూడాలని మరియు జీవన పరిస్థితులు, సాధారణ పరిశుభ్రత, పారిశుధ్యం, బ్యారక్స్ లోని వాష్ రూమ్లు, బ్యారక్స్లో మురుగు నీటి నిర్వహణ మరియు పారిశుధ్యం, బ్యారక్స్ నందు వాటర్ ట్యాంక్ ల అవసరత, ఖైదీలకు సంబంధించిన భద్రత, ఆహార ప్రమాణాలు, వసతులను, సదుపాయాలను పరిశీలించిన అనంతరం ఖైదీలతో మాట్లాడారు. ఉచిత న్యాయ సేవలు పొందడం ఖైదీల హక్కు అని, ఖైదీల తరపున వాదించేందుకు న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, ఈ సేవలను అందరూ వినియోగించుకోవాలన్నారు. వారికి ఎలాంటి న్యాయ సమస్యలున్నా పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కానీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా కానీ సంస్థకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారి, తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ ఎస్.పి. తూర్పు గోదావరి జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, వైద్య ఆరోగ్య శాఖ అధికార్లు తూర్పు గోదావరి జిల్లా పాఠశాల విద్య అధికారి, ఆఫీసర్, తూర్పు గోదావరి జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పెరవలిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు**
**- వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరితారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను జనవరి 18వ తేదీ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పెరవలి మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి సౌజన్యంతో వృద్ధులు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు తెదేపా ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ ఈరోజు పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ దారులు ఉచిత విద్యుత్ ఫలాలు అందుకుంటున్న రైతులు కిలో రూపాయి బియ్యం అందుకుంటున్న ప్రజలు ఆస్తిలో సమాన హక్కు పొందిన మహిళలు అందరి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగాఉంటారని అన్నారు. చట్టసభలలో బీసీ ఎస్సీ ఎస్టీల ప్రాతినిధ్యం పెరగడానికి కృషిచేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీనివాస్, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, తెదేప మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, పేకేరు నీటి సంఘం అధ్యక్షులు నల్ల సురేంద్ర, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీలరాణి, తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు, బొడ్డు రామాంజనేయులు, కంటిపూడి సూర్యనారాయణ, సలాది శ్రీహరి, వర్రె పెద్దకాపు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, మాణిక్రెడ్డి మురళీకృష్ణ, బట్నం రవిబాబు, పంపన మావళ్ళు, హనుమంతు సుబ్రహ్మణ్యం, అబిశెట్టి సత్తిరాజు, దొరస్వామి, సానబోయిన హనుమంతు, రెడ్డి సత్యనారాయణ, పసలపూడి మల్లేశ్వరరావు, జనసేన పార్టీ పెరవలి మండల పార్టీ అధ్యక్షులు పిప్పర రవికుమార్ మరియు పెరవలి మండల స్థాయి,గ్రామ స్థాయి తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని ప్రారంభించి, 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్, ఆరవ వార్డు, విజయ విహార్ సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లను, రొట్లను పంపిణీ చేశారు. అనంతరం వాత్సల్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకొని ప్రజల మన్ననలను పొందిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, పట్టణ అధ్యక్షులు దాయిన రామకృష్ణ, పెనుమాక జయరాజు, కాగిత రఘు, కెవికె రంగారావు, కొప్పాక విజయనంద జవహర్, కొక్కిరపాటి వెంకటేష్, బర్ల శ్రీనివాస్, వరిగేటి కాంతరాజు, మద్దుకూరి వెంకటేశ్వరరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం,
19 జనవరి 2025


## ఘనంగా ముగిసిన సిఆర్‌సి సంక్రాంతి సంబరాలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన సిఆర్‌సి సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి పల్లాడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. దేశం గర్వించదగ్గ సిఆర్‌సి ఆధ్వర్యంలో మెట్రో సిటీ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమాలు సిఆర్‌సి అధ్వర్యంలో రూప శిల్పి విక్టరీ వెంకటరెడ్డి, ప్రెసిడెంట్ నాగమోహన్‌రెడ్డి, కార్యదర్శి అశోక్ రెడ్డి అధ్వర్యంలో ఇంత ఘనంగా నిర్వహించడం చాల గొప్పవిషయం అని వీరు కొనియాడారు.

## పరిశుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం సాధ్యమవుతున్నదని టిడీపీ నాయకుడు రమణయ్య పేట మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం రమణయ్య పేట గ్రామంలోని పంచాయతీ వద్ద నుంచి ఇందిరా కోలనీ, సచివాలయం1 వీధి మీదుగా నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలలో పంచాయతీ కార్యదర్శి జొన్నాడ నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి జొన్నాడ నరసింహారావు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం భవిష్యత్ తరాలకు ఈ స్వచ్ఛ కార్యక్రమం ఉపయోగపడుతున్నదన్నారు. రమణయ్యపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయ ప్రాంతాల్లో చెత్తకుప్పలు, డ్రైన్లు, పిచ్చి మొక్కలు తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కాకినాడలో అందరూ భాగస్వాములు కావాలి

- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కమిషనర్ భావన
- ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో నగరప్రజలందరూ భాగస్వాములు కావాలని, మన కాకినాడను పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆదేశాల మేరకు శనివారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 'న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్' అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ భావన తెలిపారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పంతం నానాజీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే నగరవాసులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుకుగా మార్కెట్‌కు సంప్రదాయ క్లాత్ సంచులు తీసుకువెళ్లాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా నగరపాలక అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది, సచివాలయం, పారిశుధ్య సిబ్బంది ఇలా అందరితో కమిషనర్ భావన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా కొండయ్యపాలెం ఫ్లైఓవర్ సెంటర్ సమీపానికి వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట రహదారిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఈ కామేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని సచివాలయాల పరిధిలో.. మరోవైపు నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలోనూ ఉదయం ఏడు గంటలకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా వీధులు, డ్రెయిన్లు, టాయిలెట్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. వార్డు సచివాలయాల సెక్రటరీలు, ఎమినిటీస్, వెల్ఫేర్ సెక్రటరీలు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పంపిణీ



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోగలమని 9వ అదనపు జిల్లా జడ్జ్ ఎం అనురాధ అన్నారు. శనివారం కొవ్వూరు జిల్లా కోర్టు లో కొవ్వూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జ్ ఎం. అనురాధ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారులు తగిన జాగ్రత్తలను పాటించాలని, వాహనములను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే విధముగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జివిఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి. సాయికృష్ణ, రెండవ అదనపు మెజిస్ట్రేట్ కే. నాగలక్ష్మి, కొవ్వూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాగంటి చలపతిరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.ఎల్. ప్రవీణ, జిల్లా కోర్టు పిపి కోమటి గోపాలకృష్ణ , తొర్లపాటి రబిందర్ తదితర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల తనిఖీ



కాకినాడ, మేజర్ న్యూస్ : పారిశుధ్య నిర్వహణ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సిబ్బందికి సూచించారు. పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున ఉదయం కాకినాడ నగరంలోని తొమ్మిదో సర్కిల్, అలాగే పెద్ద మార్కెట్ ప్రాంతంలో కమిషనర్ భావన పర్యటించారు. చెత్త సేకరణ, వాహనాల్లో తరలింపు వంటి విషయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

## అమరావతి పార్కులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం సిద్ధార్థనగర్‌లోని అమరావతి పార్కులో కార్యక్రమంలో కమిషనర్ భావన, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, పార్కు అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.డి.రామారావు పాల్గొన్నారు. పార్కులో ఉన్న చెత్తను శుభ్రపరిచారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పార్కు అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం

- కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను గట్టెకించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని, ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ పూర్వ వైభవం సాధిస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో తెలుగు ప్రజల సుదీర్ఘ పోరాటం, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ నేడు నష్టాల బారిన పడి మనుగడ కష్టమైన తరుణంలో ఆశాదీపంలా కేంద్రం రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిందన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల భవిష్యత్తు కోసం గతంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనేక రూపాల్లో చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణను గాలికి వదిలేసి దొంగ దీక్షలు పేరుతో డ్రామాలు ఆడిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు కూటమి నాయకుల ప్రత్యేక కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఏజెన్సీలో వందన్ వికాస కేంద్రాల అభివృద్ధికి కృషి

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వందన్ వికాస కేంద్రాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో శనివారం ఏజెన్సీ ఏడు మండలాల్లో వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్ లు, ఏపిడి, డిపిఎంలు, ఎపీఎంలు, సీసీలకు వర్క్ షాప్ నిర్వహించారు. అదేవిధంగా వందన్ వికాస కేంద్రాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వందన్ వికాస కేంద్రాలు ఏజెన్సీలోని ఏడు మండలాల్లో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏడు మండలాల్లో 114 వందన్ వికాస కేంద్రాలు ప్రస్తుతం ఉన్నాయని, అదేవిధంగా ఒక్కొక్క వందన్ వికాస కేంద్రానికి 15 లక్షల చొప్పున వివిధ రకాల అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయుటకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వందన వికాస కేంద్రాల సభ్యులు జీడిపిక్కలు, కొండ చీపుర్లు, చింతపండు, పసుపు, జాప్రాలు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ అనంతరం జిసిసి ద్వారా మార్కెట్ కు పంపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వందన్ వికాస కేంద్రాలకు కొనుగోలు చేసిన ఉత్పత్తులు తరలించే విధంగా మినీ వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏడు మండలాల్లోని 114 వందల వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు ఏ పరికరాలు కావాలో తీర్మానాలతో ఈ సమావేశానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. వందన్ వికాస కేంద్రాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ముందుగా ఏజెన్సీలో పివీటీజీలకు ప్రత్యేకంగా 4 వందన్ వికాస కేంద్రాల ఏర్పాటు కాగా, వాటికి కావలసిన మిషనరీ కొనుగోలు చేసి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని గిరిజన తెగలు ఇంకా వందన్ వికాస కేంద్రాలలో జాయిన్ కావలసిన వారు ఉంటే జాయిన్ చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈరోజు వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లకు ఏమి కొనాలో, ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి పి.దేగలయ్య, డిపియంలు అపర్ణ, పరమేశ్వరరావు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, అన్ని మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు, అన్ని మండలాలకు సంబంధించిన వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు

- శివరామచంద్రరాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గతెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప ప్రజానాయకుడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు అని పార్టీ సీనియర్ నాయకులు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతలూరి శివరామచంద్ర రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్‌లో ఎన్ టీ ఆర్ చిత్ర పటానికిపూల మాల వేసి ఘన నివాళు ్ళ అర్పించారు.మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శివరామచంద్ర రాజు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు కథానాయకుడిగా, రాజకీయ ప్రజా నాయకుడిగా వారు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని అన్నారు. అన్న ఎన్టీఆర్ పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం పథకం పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. అలానే గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు జీడి మామిడి మొక్కలు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావు కు దక్కుతుందని, గిరిజనులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారని, అలానే బీసీలకు పెద్ద ఎత్తున ఇల్లు ఇచ్చిన ఘనత ఆయనకి దక్కుతుందని ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, ముప్పన సావిత్రి, మోహన్ కుమార్, జెట్టి మధు, నక్క రాజు, వరదా సత్తిబాబు, అద్దేపల్లి చిన్నారావు, మరిచర్ల గోపి, శ్రీను, బి వి ఎస్ ఎన్ గుప్తా, గొల్లపల్లి కళ్యాణం,బూత్ ఏజెంట్ రాజు, గంగబాబు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసిన మహా పురుషుడు అన్న నందమూరి తారక రామారావు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసిన మహా పురుషుడు అన్న నందమూరి తారక రామారావు అని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ అన్నారు. కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా పార్లమెంట్ కార్యాలయం లో నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కె.ఎస్.జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డ అందించాలని సంకల్పంతో అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని ప్రారంభించారని పార్టీని ప్రారంభించిన తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టిన ఏకైక వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర రాఘవులు, రాష్ట్ర రైతు కార్యనిర్వహణ కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముత్యాల రాంబాబు, పార్లమెంట్ తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి పి.వి.భద్రం, రావిపాటి శ్రీకృష్ణ, మెరుపు వెంకటరావు, గెల్ల పాపారావు, గెల్లా బాబురావు, వడమంచిలి వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షణ



**కరప, మేజర్ న్యూస్ :** పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కరప మండలం కడప గ్రామంలోని మార్కెట్ సెంటర్ వద్ద నుంచి మెరక వీధి మీదుగా నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పంచాయతీ అధికారి వి.రవి కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కరప ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు. ఈ స్వచ్ఛ కార్యక్రమంలో జిల్లాలో అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయ ప్రాంతాల్లో చెత్తకుప్పలు, పిచ్చి మొక్కలు తొలిగించడం, మురికి కాలువలు శుభ్రం చేయడం, బస్టాండ్లు, మార్కెట్ సెంటర్లు ఇతర ప్రధాన కూడళ్లను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఇంకా నుంచి ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం అందరూ తమ వంతు బాధ్యతగా భావించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా స్వచ్ఛతపై మరింత అవగాహన పెంపొందించుకోని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప ఎంపీపీ పి.శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, ఎంపీడీవో ఎం.అనుపమ, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గ్రామాలు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంని పొందగలమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన గ్రామాలు మన పట్టణాలు బహిరంగ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం కొవ్వూరు బస్టాండ్ వద్ద ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని మున్సిపల్ కార్మికులతో కలిసి బస్టాండ్ ఆవరణాన్ని పరిశుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. మన ఇంటి పరిసరాలతో పాటు గ్రామ పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టిందని ప్రతి వ్యక్తి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ వై వివిఎన్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులు, మందుబాబులకు అడ్డాగా గోదావరి తీర ప్రాంతం



పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల, ఉమ్మడి వారి పాలెం,ముత్యాల వారిపాలెం, గ్రామాల సరిహద్దు గుండా వశిష్ట గోదావరి నది ప్రవహిస్తూ ఉంటుంది. ఈ గోదావరి పరివాహక ప్రాంతం పచ్చని చేలతో పాడిపంటలతో అలరాలుతూ ఉంటుంది. అటువంటి ప్రదేశానికి ఇప్పుడు కొత్త ఉపద్రవం వచ్చి పడింది. సుదీరప్రాంతాల నుండి ప్రేమికుల పేరుతో, స్నేహితులు పేరుతో మందుబాబులు అసాంఘిక శక్తులు గోదావరి తీర ప్రాంతానికి వచ్చి వికృత చేష్టలు చేయడంతో పాటు మందు, బీర్లు తాగి వ్యర్థాలు ఖాళీ సీసాలు ప్లాస్టిక్ సంచులను అక్కడ పడవేయటం, పగలగొట్టడంతో పశువులకు పశువుల కాపర్లకు రైతులకు అవి ముప్పుగా పరిగణించాయి. అంతేగాక వారు వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో గోదావరి తీర ప్రాంతం కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుంది. ఇన్ని జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జాడే లేకపోవడం స్థానిక రైతులు ఈ గొడవలలో ఎక్కడ తల దూర్చితే తమకేం ముంచుకొస్తుందో అని భయభ్రాంతులకు గురై మిన్నకుండిపోవడంతో ఈ పరిస్థితిని అదుపు చేసే నాథుడే కనిపించడా అని సామాన్య ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కొద్ది మంది రైతులకు పగిలిన సీసాలు గుచ్చుకోవడంతో ఆసుపత్రుల చుట్టూ తిరగవలసి వచ్చిన సంగతి ప్రత్యక్ష అనుభవమే. అధికారులు ఎప్పటికైనా ఈ విషయంపై తగు శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 20వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.